ప్రజాశక్తి

గురువారం 24 ఏప్రిల్ 2025

8 పేజీలు


విశాఖపట్నం


అనకాపల్లి


పదిలో బాలికలదే పైచేయి

◆ ఓవరల్‌గా విశాఖ జిల్లాలో 89.14, అనకాపల్లి జిల్లాలో 88.44 శాతం ఉత్తీర్ణత

◆ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు ◆ అనకాపల్లి జిల్లాలోని 12 కెజిబివిల్లో శత శాతం

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి, ఆరిలోవ విలేకరి

బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో బాలికలే పైచేయి సాధించారు. ఓవరల్‌గా చూసినప్పుడు రాష్ట్ర స్థాయిలో రెండు జిల్లాల స్థానం ఈ ఏడాది మెరుగుపడినా, ఉత్తీర్ణత శాతంలో కాస్త దిగజారాయి. గతంలో వలే రెండు జిల్లాల్లోనూ బాలురు కంటే బాలికల ఉత్తీర్ణతే బాగుంది. విశాఖపట్నం జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాసిన 28,435 మందిలో 25,346 మంది విద్యార్థులు (89.14 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అనకాపల్లి జిల్లాలో పరీక్షలకు హాజరైన 20,774 మందిలో 18,293 మంది విద్యార్థులు (88.44 శాతం) ఉత్తీర్ణులయ్యారు. విశాఖపట్నం జిల్లాలో 2024లో పది ఉత్తీర్ణత 91.15 శాతం నమోదుకాగా, ఈ ఏడాది ఉత్తీర్ణత 89.14 శాతానికి తగ్గింది. అనకాపల్లి జిల్లాలో గతేడాదికి దగ్గరగా ఫలితాలున్నాయి. 2024లో 89 శాతం పది ఫలితాలు నమోదుకాగా ఈ ఏడాది 88.44 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది రాష్ట్రంలో 8వ స్థానంలోవున్న విశాఖ జిల్లా ఈ ఏడాది మూడో స్థానాన్ని, అనకాపల్లి జిల్లా 12వ స్థానం నుంచి ఐదో స్థానాన్ని సంపాదించుకున్నాయి.



అనకాపల్లి జిల్లా టాపర్లుగా నిలిచిన పెదముషిడివాడ విద్యార్థులకు అభినందనల వెల్లువ


విశాఖలో టాపర్‌గా నిలచిన రెడ్డి భవ్యశ్రీ

అనకాపల్లి జిల్లాలో ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉత్తీర్ణత మెరుగ్గావుంది. బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 99 శాతం, ఎపి రెసిడెన్షియల్ స్కూళ్లలో 99 శాతం ఉత్తీర్ణత నమోదుకాగా, ప్రయివేటు పాఠశాలల ఉత్తీర్ణత 97 శాతం వుంది. తీగాడ మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల (కోనాం), కెజిబివిల్లో చోడవరం, చీడికాడ, కొరుప్రోలు, కోటవురట్ల, మాకవరపాలెం, రాంబిల్లి, వి.మాడుగుల, రోలుగుంట, బిసి సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (అనకాపల్లి), బాలికల పాఠశాల (చోడవరం), జిల్లా పరిషత్ బాలికల పాఠశాలల్లో కోటవురట్ల, ఎస్.రాయవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మేడిచర్ల, మడుతూరు, లింగరాజుపాలెం, పినమడక, రేగుపాలెం, ఉప్పురాపల్లి శత శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లాలో పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి మండలం రాజయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది ఉత్తీర్ణత అతి తక్కువగా 45 శాతం నమోదైంది. 45 నుంచి 69 శాతం మధ్య ఉత్తీర్ణత నమోదైన వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలు 30 వున్నాయి. తక్కువ ఉత్తీర్ణత నమోదైన పాఠశాలల్లో అత్యధికం మిగతా 2లో..


చంద్రమౌళి భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న చంద్రబాబు, రామ్మోహన్‌నాయుడు తదితరులు

ఉగ్రవాదాన్ని నిరోధించాలి

◆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

◆ మృతుడు చంద్రమౌళి భౌతికకాయానికి ఘన నివాళి

వార్త మెయిన్‌లో..

26 నుంచి ఎయు శతాబ్ది ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సిద్ధమైందని వర్సిటీ ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 26న శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటలకు ఆర్కే బీచ్ నుంచి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు వాక్‌థాన్ నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఉదయం 9 గంటలకు ఎయు పరిపాలన భవనం వద్ద శతాబ్ద ఉత్సవాలకు సంబంధించిన బెలూన్ లాంచింగ్ కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ బాగ్చి చేతుల మీదుగా నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 3:30 గంటల నుంచి ప్రధాన వేడుకను జరుపుతామని తెలిపారు. మధ్యాహ్నం జరిగే శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ మిగతా 2లో..

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదు

▶ వార్త 2లో..

ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి

▶ వార్త 2లో..

సమస్యలపై మున్సిపల్ కార్మికుల నిరసన

▶ వార్త 8లో..

మొదటి పేజీ తరువాయి..

26 నుంచి ఎయు శతాబ్ది ఉత్సవాలు

వేడుకలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె.మధుమూర్తి, ఐఐటి పాలక్కడ్ డైరెక్టర్ ఆచార్య ఎ.శేషాద్రి శేఖర్ అతిథులుగా హాజరవుతారన్నారు. శతాబ్ది ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. అనంతరం అతిథుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. తరువాత విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ, ఏడాది కాలంలో నిర్వహించే కార్యక్రమాలతో కూడిన వార్షిక క్యాలెండర్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. శతాబ్ది సంవత్సరాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలో శతాబ్ది సంవత్సరంలో నిర్వహించే విభిన్న కార్యక్రమాలతో కూడిన సవివర నివేదికను, ప్రజాశక్తికు అందరికీ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు పాల్గొన్నారు.



కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారికి సిపిఎం ఆధ్వర్యాన జగదాంబ జంక్షన్‌లో కొవ్వొత్తులతో ఘన నివాళ్లర్పించారు. విశాఖవాసి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి చంద్రమౌళి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పిరికి పంద చర్యగా దాడిని పేర్కొన్నారు. తక్షణం కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదులు ఎంతటి వారైనా పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అరికట్టాలన్నారు. నిత్యం వేలాదిమందితో రద్దీగా ఉండే పహల్గావ్ పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు ఎలా జొరబడ్డారని, నిఘా వ్యవస్థ ఏమైందని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుమార్, నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, వై.రాజు, పి.వెంకట్ రెడ్డి, జగదాంబ జోన్ కన్వీనర్ ఎం.సుబ్బారావు, నాయకులు కర్రి చంద్రశేఖర్, అనపర్తి అప్పారావు, పి.వెంకటరావు, కె.కుమారి పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తగదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్ స్ట్రాటజిక్ సేల్ నిర్ణయాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపును ఆపాలని, ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 1475వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చినట్టే ఇచ్చి డ్రామా నడుపుతోందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలతో సాధించుకున్నటువంటి స్టీల్‌ప్లాంట్‌ను పోరాటాలతోనే నిలబెట్టుకుంటామన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కె.మణి, కె.కుమారి, బొట్టా ఈశ్వరమ్మ, వి.ప్రభావతి, ఎల్.కామేశ్వరి, స్వర్ణలత, పి.శారద, రిటైర్డ్ ప్రొఫెసర్ సింహాద్రప్పడు, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

'ఉదయం ప్రెస్‌మీట్లు...సాయంత్రం సెటిల్‌మెంట్లు'

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ: ఉదయం ప్రెస్‌మీట్లు పెట్టి సాయంత్రం నోవాటెల్ హోటల్‌లో సెటిల్‌మెంట్లు చేసుకునే పబ్లిసిటీ కార్పొరేటర్ పీతలమూర్తియాదవ్ తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ దుయ్యబట్టారు. బుధవారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన వార్డు అభివృద్ధికి గాలికి వదిలేసి రాష్ట్రంలోని ఇతర నాయకులు అక్రమాలు అన్యాయా లకు పాల్పడ్డారని మాట్లాడటం సరికాదని తానూ ఊర్లో లేని సమయంలో పలుమార్లు ప్రెస్‌మీట్లు పెట్టి తాను విశాఖ జిల్లా వ్యాప్తంగా వందల కోట్లు విలువ చేసే పలు ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడ్డానని అసత్య ఆరోపణలు చేస్తున్నారని దీనిపై మంగళవారం సాయంత్రం జీవీఎంసీ ఇన్‌చార్జి కమిషనర్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధ్ర ప్రసాద్‌కు తనపై విచారణ జరపాల్సిందిగా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని జియాని శ్రీధర్ పీతల మూర్తి యాదవ్‌కు సవాల్ విసిరారు.

కులం పేరుతో దూషించిన యజమానిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టౌన్ కొత్తరోడ్డు దగ్గర ఉన్న ఎంఎస్ఎన్ టెక్స్‌టైల్స్ షాపులో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న బట్ట రామకృష్ణ అనే దళిత కార్మికుడిని కులం పేరుతో దూషించి అవమానించిన షాపు యజమానిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణం అతనినిని అరెస్ట్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వై.రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎల్‌ఐసి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.

పదిలో బాలికలదే పైచేయి

(మొదటి పేజీ తరువాయి..) పాయకరావుపేట నియోజకవర్గంలో వున్నాయి.

విశాఖపట్నం జిల్లాలో ఎపి రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ యాజమాన్యంలోని పది పాఠశాలల్లో శత శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత సగటు 68.32 శాతం వుంది. ఎయు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో అతి తక్కువగా 42.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

టాపర్లు వీరే

వేపగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇండిగ శ్రీవేద 593 మార్కులతో విశాఖ జిల్లాలో ప్రథమ స్థానంలో వుండగా, 592 మార్కులతో భీమునిపట్నం ఎపి రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన రెడ్డి భవ్యశ్రీ ద్వితీయ స్థానంలో వుంది. 591 మార్కులతో జ్ఞాన నికేతన్ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన డబ్బీర్ చరణ్‌సాయి, నరవలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన రెడ్డి సౌజన్య తృతీయ స్థానంలో నిలిచారు. చినగదిలి మండలం శ్రీకృష్ణాపురం రెసిడెన్షియల్‌కు చెందిన పి.ఆకాష్‌కు 590, ఇదే మండలంలోని ఎంజెబిపిఎపిఆర్‌ఐలో చదువుతున్న డి.కేశవనిధికి 590 మార్కులు వచ్చాయి.

అనకాపల్లి జిల్లాలో పరవాడ మండలం పెదముషిడివాడ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఆర్ని వెంకటజయ 595 మార్కులతో ప్రథమ స్థానంలో వుండగా, ఈ పాఠశాలకు చెందిన వల్లా అనుష్క 592 మార్కులతో రెండో స్థానంలోనూ, చోడవరం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు చెందిన రామగాయత్రి 590 మార్కులు, వేచలం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన గుంపాన విజయకుమార్ 590 మార్కులతో మూడో స్థానంలో వున్నారు.

జిల్లాల వారీగా విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత

విశాఖపట్నం				
	హాజరు	ఉత్తీర్ణత		శాతం
బాలురు	15,045	13,288		88.32
బాలికలు	13,390	12,058		90.05
మొత్తం	28,435	25,346		89.14
అనకాపల్లి				
	హాజరు	ఉత్తీర్ణత		శాతం
బాలురు	10,435	8,925		85.88
బాలికలు	10,339	9,368		91.03
మొత్తం	20,774	18,293		88.44
డివిజన్ వారీగా ఉత్తీర్ణత				
జిల్లా	ఫస్ట్	సెకెండ్	థర్డ్	మొత్తం
విశాఖపట్నం	21,833	2,367	1146	25,346
అనకాపల్లి	14,790	2,383	1120	18,293

టెన్త్‌లో వన్ వరల్డ్ విజయకేతనం



గణేష్ మౌళి



ప్రీతి హాస



ప్రదీప్ కుమార్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో లాసన్స్ బే కాలనీ పెదవాల్తేర్ లోని వన్ వరల్డ్ స్కూలు మరో విజయం సాధించి తన ఘనత కాపాడుకుంది. 581 మార్కులతో గణేష్ మౌళి ప్రథమ స్థానంలో నిలవగా, 578 మార్కులతో ప్రీతిహాస , ప్రదీప్‌కుమార్ ద్వితీయస్థానంలో నిలిచారు . పరీక్షకు హాజరైన మొత్తం 44 మందిలో 30 మంది 500లకు పైగా మార్కులు సాధించడం, మరో 13 మంది 70% పైగా మార్కులతో ఉత్తీర్ణులు అవగా ఒక్క విద్యార్థిని మాత్రం 100 శాతం సాధించడం విశేషం. వీరంతా పేద, దిగువ మధ్యతరగతికి చెందిన విద్యార్థులేనని స్కూల్ డైరెక్టర్ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. పేద, దిగువమధ్య తరగతికి చెందినవారు నివసించే పెదవాల్తేరు, జాలారిపేట, చిన వాల్తేరు వంటి ప్రాంతాల పిల్లల అభివృద్ధి కోసం గత 25 సంవత్సరాలుగా వన్ వరల్డ్ స్కూలు ప్రయత్నిస్తోంది. ఈ ప్రాంతాలనుంచి ఈ స్కూలులో చదువుకున్న పిల్లలు చాలామంది ఇప్పటికే వివిధ రంగాల్లో చాలా మంచి స్థాయిలో స్థిరపడి ఉండడం విశేషం.





ప్రతిభ కనబరిచిన శ్రీ విశ్వ విద్యార్థులు

శ్రీ విశ్వ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ: ఎస్ఎస్‌సీ 2025 ఫలితాల్లో శ్రీ విశ్వ స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 100% ఫలితాలతో ఉత్తరాంధ్రలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏకైక విద్యా సంస్థగా తమ సంస్థ నిలిచిందని సంస్థ డైరెక్టర్ పి.సూర్యనారాయణ తెలిపారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థుల్లో షేక్ షాహిద్ అహ్మద్ 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించాడని, అదేవిధంగా రెడ్డి బాల ఆదిత్య, పసుపులేటి శశాంక్ 593, జలాది మహతి 591 మార్కులు మేడూరి సాహితీ 589, మాసాప్రు రోహిత్ 588 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా 580కి పైగా మార్కులు 8 మంది సాధించారని, 53 మంది విద్యార్థులు 550కి పైగా, 500కు పైగా మార్కులు 91 మంది సాధించారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులను శ్రీ విశ్వ విద్యాసంస్థల చైర్మన్ కే.ఎస్.హెచ్.ఆర్.కే ధర్మరాజు అభినందించారని ఆయన పేర్కొన్నారు.

వైశ్యరాజు జ్యూయలర్స్ ప్రత్యేక షోరూం ప్రారంభం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: విశాఖపట్నంలోని సంపత్ వినాయక ఆలయం సమీపంలో వైశ్యరాజు జ్యూయలర్స్ వారు 18 క్యారెట్ గోల్డ్ ప్రత్యేక షోరూమ్‌ను బుధవారం ప్రారంభించారు. నుజామి తిరుపతిరావు జ్యోతి ప్రజ్వలన చేయగా, వినయగర్ ప్యారడైజ్- భూస్వాములు లగడపాటి కిరణ్‌కుమార్ మంత్రి శేషగిరి గ్రౌండ్ ఫ్లోర్, రెండోవ ఫ్లోర్‌ను ప్రారంభించగా, మూడోవ ఫ్లోర్‌ను జామి నగేష్ ప్రారంభించారు. అనంతరం జామి భోజరాజు మొదటి కొనుగోలు చేసారు. బంగారం ధర రోజురోజుకీ పెరుగుతున్నా ప్రతి ఒక్కరికి బంగారు ఆభరణాలు అందుబాటులో ఉండాలని 18 క్యారెట్‌గోల్డ్ ప్రత్యేక షోరూంను ఏర్పాటు చేసామని వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరిరాజు తెలిపారు. విస్తృతమైన డిజైన్లతో, అత్యధిక కలక్షన్లలో 18 క్యారెట్ జ్యూయలరీ అందుబాటులో ఉంటుంది. ఇండియాలో ప్రప్రథమంగా 18 క్యారెట్ గోల్డ్‌షో రూమ్ మాదే అని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్‌గా 18క్యారెట్ జ్యూయలరీ పై తరుగు 6% నుండి ప్రారంభమవుతుందని ఈ ఆఫరును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. తక్కువధరలో 18 క్యారెట్ బంగారు ఆభరణాలను అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్ వైశ్యరాజు జ్యూయలర్స్ ఫల్గుణరాజు సంస్థ డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్ , వైశ్యరాజు కిరణ్‌కుమార్‌రాజు పాల్గొన్నారు.



షోరూం ప్రారంభంలో పాల్గొన్న అతిథులు, నిర్వాహకులు

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ప్రతిభ చాటారు.

బిసి హాస్టళ్లలో శతశాతం ఉత్తీర్ణత


పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న బాలికల బిసి వెల్ఫేర్ హాస్టల్‌కు చెందిన 11 మంది బాలికలకు 11 మందీ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎస్.తేజేశ్వరి 516, బి.పూజిత 487 మార్కులు సాధించారని హాస్టల్ నిర్వాహకులు ఎం.షర్మిలాదేవి తెలిపారు. పద్మనాభం బిసి బాలుర వసతి గృహంలో 14 మందికి 14 మందీ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బి.యశ్వంత్ 493 మార్కులు సాధించారని హాస్టల్ నిర్వాహకులు ధనరాజ్ తెలిపారు. అనంతవరం గ్రామంలో ఉన్న బిసి బాలురు వసతి గృహంలో ఉండి చదువుతున్న 20 మందీ ఉత్తీర్ణులయ్యారు. వీరిలో ఎం.శ్రీనివాసరావు 553, ఎల్.యశ్వంత్ 545 మార్కులు సాధించారు.

కెజిబివిలో శతశాతం

పద్మనాభం కెజిబివిలో 38 మంది విద్యార్థినులకు 38 మందీ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ కె.గ్రేస్‌లిల్లీ తెలిపారు. కె.భావన 562, జి.రమ్యశ్రీ 555, కె.భవ్యశ్రీ 553 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారని పేర్కొన్నారు. 500 మార్కులకుపైగా 18 మంది సాధించారని తెలిపారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను జిల్లా సర్వ శిక్ష అధికారి డాక్టర్ జె.చంద్రశేఖర్ అభినందించారు.

రేవిడి హై స్కూల్ విద్యార్థిని పల్లవి 577 మార్కులతో మండల ప్రథమ స్థానం సాధించింది. మండలంలోని మద్ది, బిఆర్.తాళ్లవలస, విజయానందపురం, కెజిబివి పాఠశాలల్లో100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ పి.రమణ తెలిపారు.

అనంతవరంలో 43 మందికి 42 మంది, బిఆర్.తాళ్లవలసలో 69 మందికి 69 మంది, గంధవరంలో 33 మందికి 31 మంది, మద్దిలో 29 మందికి 29 మంది, పద్మనాభంలో 50 మందికి 48 మంది, రెడ్డిపల్లి హైస్కూల్లో 78 మందికి 76 మంది, రేవిడి హైస్కూల్‌లో 71 మంది 69 మంది, విజయానందపురంలో 34 మందికి 34 మంది, పాండ్రంగిలో 26 మందికి 25 మంది, కస్తూరిబా పాఠశాలలో 38 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఎంపిపి ఆధ్వర్యాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి.రమణ పాల్గొన్నారు



588 మార్కులు సాధించిన వర్షిణికి స్వీట్ తినిపిస్తున్న చిట్టి వలస జెడ్పీ బాలికల హైస్కూల్ హెచ్ఎం రోజామణి

భీమునిపట్నం : స్థానిక ఎపి బాలికల గురుకుల పాఠశాల నుంచి పరీక్ష రాసిన 85 మందీ ఉత్తీర్ణులయ్యారు. శత శాతం ఫలితాలు సాధించి మండలంలోనే నంబర్ వన్‌గా ఈ పాఠశాల నిలిచింది. రెడ్డి భవ్యశ్రీ 592, బొబ్బలరెడ్డి తనూజ 587, గురే మహేశ్వరి 585, మతాల శైలజ 585 మార్కులతో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ జి.జయప్రకాష్ తెలిపారు.

చిట్టివలస జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 54 మంది పరీక్షలు రాయగా 51 మంది ఉత్తీర్ణులయ్యారు. మాదాబత్తుల వర్షిణి 588, బొడ్డ వలీవ 578, సిహెచ్.లాస్య 571 మార్కులతో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. 500 మార్కులు పైబడి 17 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరందరినీ హెచ్ఎం సిహెచ్ రోజామణి అభినందించారు.

చిట్టివలస జెడ్పీ బాలుర పాఠశాలలో 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. జీరు వెంకట కీర్తన్ 587, ఎస్.జగదీష్, కె.హరికోమల 581 మార్కులు సాధించినట్లు హెచ్ఎం పొట్నూరు మురళీ మోహన్‌రావు తెలిపారు.

మజ్జిపేట జెడ్పీ హైస్కూల్‌లో 75 మందికి 74 మంది (98.6 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మజ్జి రాణి 575, గెద్ద రేష్మ 568, నమ్మి బంగారు 565 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 500 మార్కులు పైబడి 22 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరందరినీ హెచ్ఎం పి.ఉషారాణి అభినందించారు.

భీమిలి కెజిబివిలో...

స్థానిక కెజిబివిలో 39 మంది బాలికలకుగానూ 38 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ గంగా కుమారి తెలిపారు. 14 మందికి 500 పైబడి మార్కులు వచ్చినట్లు పేర్కొన్నారు. కె.మేఘన 570, ఎం.వేదశ్రీ 565, బి.ప్రవల్లిక 557 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్లు వివరించారు.

సీతమ్మధార : టిపిటి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో శృతి బిసయా 560 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ తెలిపారు. 10 మందికిపైగా 550 మార్కులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు సత్కరించారు.

ఎన్జీవోస్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో కుదిరెల్ల సతీష్ 577, అమలాపురం దినేష్ 576, పి.మౌనిక 571 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు లక్ష్మి తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.

జివిఎంసి మధురానగర్ హైస్కూల్లో 88 మందికి 78 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి తెలిపారు. సాయి సంపత్ 583, ఎం.యజస్వి 575, దామోదర్ 574 సాధించినట్లు తెలిపారు. 500కు పైగా మార్కులు 24 మంది సాధించినట్లు పేర్కొన్నారు.



చంద్రంపాలెం పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 799 మందికి 531 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు జి.రవి తెలిపారు. సునీతశర్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో 65 మందికి 45 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయులు కె.గీతాదేవి తెలిపారు. జె.భువన 539, పి.హనోక్ 537 సాధించారని పేర్కొన్నారు.

గాజువాక : అగనంపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో 147 మందికి 126 మంది ఉత్తీర్ణులయ్యారు. 22 మంది 500 మార్కులు పైబడి సాధించారు. ఎల్ఎల్ఎన్ శిరీష 587, ఎ.యూన్సీ 578, వంగలి దీపిక 575 మార్కులు సాధించారు. గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్లో 410 మందికి 269 మంది ఉత్తీర్ణత సాధించారు. 36 మంది 500 మార్కులు పైబడి సాధించారు. గురుసూరి నవ్యశ్రీ 585, గేదెల వెన్నెల 580, శరగడం తేజస్వు 576 మార్కులు సాధించారు. మింది జిల్లా పరిషత్ హైస్కూల్లో 124 మందికి 116 మంది ఉత్తీర్ణులయ్యారు. 38 మంది 500 మార్కులు పైబడి సాధించారు. పి.పూజిత 580, ఎన్.సిద్ధార్థ 572, ఎన్.సాయిచందు 563 మార్కులు సాధించారు. అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి 88 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించారు. 15 మంది 500 మార్కులుపైబడి సాధించారు. చల్ల కుమార్ తేజ 577, మట్ట జస్వంత్ కుమార్ 570, పేకేటి గౌతం 568 సాధించారు. కణితి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 222 మందికి 169 మంది ఉత్తీర్ణత సాధించారు. 33 మంది 500 మార్కులుపైబడి సాధించారు. అల్లు చాందిని 572, బి.శ్యామ్ 570, పి.రాఘవేంద్రరావు 563 సాధించారు.

కొమ్మాది : మారికవలసలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల శిక్షణ సంస్థలో 74 మందికి 58 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఎల్.శివప్రసాద్ తెలిపారు. 540 మార్కులతో బురిడీ సంతోష్ మొదటి స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు.

ఆరిలోవ : తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 355 మంది విద్యార్థులకు 219 మంది ఉత్తీర్ణత సాధించారు. పూసర్ల సాయి వసంత కుమారి 576, తాలపురెడ్డి ఇంద్రజ 573, ముద్దాడ రేణుక 570 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 500 మార్కులు పైబడి 37 మంది విద్యార్థులు సాధించారు.

శ్రీకృష్ణాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 58 మంది విద్యార్థులకు 40 మంది ఉత్తీర్ణత సాధించారు. పొన్నకాయల ఆకాష్ 590, గంట్యాడ అభిలాష్ 531, ఎనపంచపాల లోకేష్ 510 మార్కులతో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రత్నవల్లి అభినందించారు.



పొన్నకాయల ఆకాష్ 590

ఆనందపురం: మండలంలోని గిడిజాల పాఠశాలలో శినగం ద్రాక్షాయిని 584 మార్కులు, గొట్టిపల్లి పాఠశాల విద్యార్థి టి.రేష్మ 581 మార్కులు, కెజిబివి పాఠశాల విద్యార్థిని ఎస్.డిల్లీశ్వరి 579 మార్కులతో వరసగా మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

ఆనందపురం ఉన్నత పాఠశాలలో 230 మందికి 167 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం.ఉపేంద్ర 564 మార్కులు సాధించారు. బోయపాలెం స్కూల్లో 74 మందికి 56 మంది ఉత్తీర్ణులయ్యారు. డి.ఈశ్వరమ్మ 562 మార్కులు సాధించారు. బోని పాఠశాలలో 8 మందికి 8 మందీ ఉత్తీర్ణులయ్యారు. వైష్ణవి 553 మార్కులు సాధించారు. గండిగుండం పాఠశాలలో 22 మందికి 18 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.సోమేశ్వరరావు 478 మార్కులు సాధించారు. గిడిజాల పాఠశాలలో 79 మందికి 76 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్ ద్రాక్షయిని 584 మార్కులు సాధించారు. గొట్టిపల్లి పాఠశాలలో 54 మందికి 47 మంది ఉత్తీర్ణులయ్యారు. టి రేష్మ 581 మార్కులు సాధించారు. రామవరం హైస్కూల్లో 43 మందికి 39 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.వేణుగోపాల్ 574 మార్కులు సాధించారు. చెర్లపాలెం పాఠశాలలో 31 మందికి 29 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.సాయిశేఖర్ 532 మార్కులు సాధించారు. కెజిబివి పాఠశాలలో 34 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్ డిల్లీశ్వరి 579 మార్కులు సాధించారు.

భూమికి డబ్బులు తీసుకొని మోసం

- దళిత మహిళ కుంచంగి లక్ష్మి ఆవేదన

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం చందక పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 67/11లో సుమారు 30 సెంట్లు భూమిని ఇస్తానని నమ్మబలికి రూ.97 లక్షలు తీసుకొని తప్పుడు పత్రాలతో ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు మోసం చేశాడని దళిత మహిళ కుంచంగి లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. చందక గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 67 /11 స్థలంలో మాల మహానాడు ఆధ్వర్యాన బుధవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆనందపురం గ్రామానికి చెందిన మీసాల అప్పలనాయుడు దఫదఫాలుగా రూ.97 లక్షలు తీసుకొని అగ్రిమెంట్ చేసారన్నారు. భూమి రిజిస్ట్రేషన్ చేయమంటే మాయమాటలు చెప్పి తప్పించుకుని తిరుగుతున్నాడని ఆరోపించారు. అనేకసార్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లోనూ, జిల్లా కలెక్టరు, సిపి కార్యాలయంలోనూ ఫిర్యాదులు చేసిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. తన భర్త రిటైర్మెంట్‌తో వచ్చిన సొమ్ముతో భూమి కొనుగోలు చేసానని, భూమి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో తన భర్త సింహాద్రి, కుమారుడు మనస్థాపం చెంది గుండెపోటుతో ఇటీవల మరణించారని తెలిపారు.

అవంతిలో వరల్డ్ ఇంగ్లీష్‌డే


ప్రజాశక్తి -తగరపువలస : ప్రముఖ నాటక రచయిత విలియం షేక్స్ ఫియర్ పుట్టిన రోజు సందర్భంగా వరల్డ్ ఇంగ్లీష్ డే ను స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా అభివృద్ధి చేసుకోవాలి, బాడీ లాంగ్వేజ్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఉపాధి కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి -తగరపువలస : ఉపాధి హామీ చట్టం కింద పనిచేసిన కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భీమిలి మండలం పెదనాగమయ్యపాలెంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న చెరువు పనులను బుధవారం పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. జాబ్ కార్డులు ఉన్నవారందరికీ పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జోన్ కార్యదర్శి కె.నాగరాణి, పార్టీ నాయకులు ఎస్.అప్పలనాయుడు, ఎండిఎం కార్మికుల యూనియన్ నాయకులు ఎన్.వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోరాడకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఆనందపురం: ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు పెద్దకర్మను బుధవారం నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వైసిపి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), కరణం ధర్మశ్రీ, గాడు వెంకటప్పడు బంటుబిల్లి మణిశంకర్రావు, కాకర రమణ, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, మజ్జి వెంకట్రావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నాగభూషణరావు కుమారుడు నవీన్ జ్ఞానేశ్వర్‌రావు, సోదరులు కోరాడ సూర్యారావు, చంద్ర జగన్నాథరావు, సన్యాసిరావు, శినగం దాము, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి అధైర్యపడొద్దని, కష్ట కాలంలో తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.



కోరాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పాండ్రంగి పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు మృతి



ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఆర్ఎస్ సన్యాసిరాజు (దేముడు బాబు) అనారోగ్యంతో బుధవారం పాండ్రంగిలోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన గ్రామ సర్పంచ్ భర్తగా, పిఎసిఎస్ అధ్యక్షునిగా, మండల వైసిపి నాయకునిగా గ్రామానికి ఎన్నో సేవలందించారు. గ్రామ దేవతగా ఉన్న జట్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం ఆయన సలహాతోనే చేపట్టారు. ఆయన మరణం అత్యంత బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'పది'లో ప్రయివేటు హవా


ఎస్.భానుప్రకాష్, (584)


వి.సంజయ్‌విరాట్ (578)


గంట హవీలా రాణి (573)

ప్రజాశక్తి-యంత్రాంగం

పదో తరగతి ఫలితాల్లో ప్రయివేటు పాఠశాలలు తమ హవా కొనసాగించాయి.

'ప్రకృతి'లో 51 మంది ఉత్తీర్ణత

భీమునిపట్నం : స్థానిక ప్రకృతి పాఠశాల నుంచి 54 మందికి 51 మంది ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంట్ వి.శ్రీనివాస్, హెచ్‌ఎం ఆర్‌వి.రామకృష్ణ తెలిపారు. ఎస్.భానుప్రకాష్ 584, వి.సంజయ్‌విరాట్ 578, గంట హవీలారాణి 573 మార్కులతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని వివరించారు. 500 మార్కులు పైబడి 16 మంది సాధించినట్లు పేర్కొన్నారు. వీరందరినీ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించారు.

'స్ప్రింగ్'కు మండల ప్రథమ స్థానం

పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన స్ప్రింగ్ ఫీల్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 588 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల వ్యవస్థాపకులు ఆర్‌డి.రత్నరాజు తెలిపారు.

గోస్తనీ స్కూల్లో

మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ హైస్కూల్‌కు చెందిన పర్ణిక 582, దివ్య 559 మార్కులు సాధించినట్లు నిర్వాహకులు వరలక్ష్మి తెలిపారు.


పర్ణిక


దివ్య


రవినగర్ భాష్యంలో విద్యార్థులతో ప్రిన్సిపల్

రవినగర్ భాష్యం విజయ భేరి

పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి రవినగర్ భాష్యం పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. కెవిఎస్‌ఆర్‌డి విశాల్ కోట 594, బి.మంజూష, ఈ.ప్రియ, పి.ద్రాక్షాయిని 592 చొప్పున, టి.గ్యానసాగర్ 591 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రకటించింది. 580కి పైగా 14 మంది, 550కి పైగా 52 మంది సాధించినట్లు పేర్కొన్నారు. పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించిందని ప్రిన్సిపల్ రాఘవ తెలిపారు.


జ్ఞాననికేతన్‌లో...

జ్ఞాననికేతన్‌లో...

సీతమ్మధార : జ్ఞాననికేతన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు సునీత తెలిపారు. డి.చరణ్‌సాయి 591, టి.కుమార్ 584, ఎల్.విష్ణుప్రియ 581 మార్కులు సాధించారని పేర్కొన్నారు.

శ్రీ చైతన్యలో...

మధురవాడ : బక్కన్నపాలెం రోడ్డులోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల విజయ ఢంకా మోగించింది. మధురవాడ-2 శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన హృదయ శాంతి 598, అనన్య 597 మార్కులు సాధించారు. 11మంది విద్యార్థులు 590 పైబడి మార్కులు సాధించారని ప్రిన్సిపల్ సందీప్ తెలిపారు.


మధురవాడ బక్కన్నపాలెం శ్రీచైతన్య విద్యార్థులు

శశి విద్యార్థుల ప్రతిభ

తగరపువలస : సంగివలసలోని శశి విద్యా సంస్థ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు విద్యా సంస్థల ఛైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ, అకడమిక్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ తెలిపారు. కె.రాజేశ్వర్ అఖిల్ 596, సిహెచ్.లోకేశ్వరి, ఎస్.వేదాంతసాయి 595 చొప్పున, ఆర్.లిఖిల, సి.శ్యామలా శ్రీవల్లి, జి.హరిణి 594 చొప్పున, ఎస్.మేఘశ్రీ, జిడి.జ్యోతిష్‌కుమార్, వివిఎన్.సాయి శ్రీ లిఖిత, జి.ఐశ్వర్య, బి.జ్యోత్స్న, డివి.సాయినాయుడు 593 చొప్పున మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షకు హాజరైన 412 మంది కూడా ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. 590 మార్కులు పైబడి 32 మంది, 580 పైబడి 97 మంది, 570 పైబడి 182 మంది, 560 పైబడి 231 మంది, 550 పైబడి 254 మంది, 540 పైబడి 320 మంది, 530 పైబడి 348 మంది, 520 పైబడి 362 మంది, 510 పైబడి 378 మంది, 500 పైబడి 386 మంది మార్కులు సాధించిన వారిలో ఉన్నారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.


ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ పర్వీన్

విజ్ఞాన్ హైస్కూల్ సత్తా

గాజువాక : జోగవానిపాలెంలోని విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. ఎం.పల్లవి 591, ఎస్.బావజ్ఞాన 588, ఎం.రోషిణి 588, చాందిని సాయి ప్రియ 580 మార్కులు సాధించారు. 500 మార్కులు పైబడి వచ్చిన వారిలో 242 మంది ఉన్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ పర్వీన్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ అభినందనలు తెలిపారు.


ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో భాస్కరరావు

బివిఎన్‌లో శతశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 70వ వార్డు పరిధిలోనపి భాస్కర్ విద్యా నికేతన్‌లో 35 మంది పరీక్షకు హాజరు కాగా శతశాతం ఉత్తీర్ణత సాధించారు. ఆర్.శృతిమార్టిన్ 582, ఎస్.ఈశ్వరి 580, ఎమ్.మణికంఠ, జి.కార్తీక్ 579 మార్కులతో వరుసగా పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 10 మంది 550 మార్కులకుపైగా, 20 మంది 500 మార్కులకుపైగా మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. మిఠాయిలు పంచిపెట్టి, టపాసులు పేల్చి ఆనందం వ్యక్తంచేశారు.

గిరీష శ్రీచైతన్యలో శతశాతం ఉత్తీర్ణత

విశాఖపట్నం : కంచరపాలెం జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న గిరీష శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ శతశాతం ఫలితాలను సాధించింది. 50 మందికి 50 మంది ఉత్తీర్ణులయ్యారు. 30 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. కె.లోవకుమార్ 587, తేజ సాయి 578 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు అనురాధ తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బృందం వల్ల ఈ ప్రతిభను కనబరిచామని పేర్కొన్నారు.





స్వామి వివేకానంద హైస్కూల్ సత్తా

ఉక్కునగరం : శ్రీహరిపురంలోని స్వామి వివేకానంద హైస్కూల్‌లో లాస్యశ్రీ 578 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు కరస్పాండెంట్ మురళీ తెలిపారు. 14 మంది విద్యార్థులు 500 మార్కులుపైగా, 30 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు.


లాస్యశ్రీ (578)

శ్రీకృష్ణా గ్రామర్ స్కూల్ విజయ ప్రభంజనం

ప్రజాశక్తి - ఆరిలోవ : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ఎప్పటిలాగానే శ్రీకృష్ణా గ్రామర్ స్కూలు విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. డి.దయవిక్ 597, ఎస్.వెంకటేష్ 595, పి.హిమశ్రీ 593 మార్కులు సాధించి వరుసగా పాఠశాల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. 592 మార్కులతో డి.తేజశ్వని, 590 మార్కులతో ఎం.సాయిప్రసాద్, వి.యుగాంధ్ర నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. 590 మార్కులు పైబడి 6 గురు, 580 మార్కులు పైబడి 23 మంది, 550 మార్కులు పైబడి 81 మంది సాధించారని స్కూలు డైరెక్టర్ కృష్ణమోహన్, ప్రిన్సిపల్ విజయ కుమార్ తెలిపారు. ఇంతటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారికి సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ కృష్ణమోహన్


విద్యార్థులను అభినందిస్తున్న భీమిలి సన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, అధ్యక్షులు లక్ష్మీలావణ్య

సన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

భీమునిపట్నం : పదోతరగతి పరీక్షా ఫలితాల్లో తమ స్కూల్ విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించినట్లు స్థానిక సన్ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. పరీక్షకు హాజరైన 169 మంది కూడా ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. పి.మానస 596, వి.జ్యోతి, పి.సమీరా 594 చొప్పున, వి.రేష్మశ్రీ 593, కె.హర్షవర్ధన్ 592, సిహెచ్.పూర్ణసంజయ్, ఇ.ఆశ్రిత 591, డి.మౌనిక, పి.వైష్ణవి, డి.జైతికశ్రీ 590 మార్కులు సాధించారని వివరించారు. వీరందరినీ స్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్, అధ్యక్షులు లక్ష్మీలావణ్య, ఉపాధ్యాయులు అభినందించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.

న్యూలైఫ్‌లో శతశాతం...

ఆనందపురం : గొట్టిపల్లి న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్యామ్ మాథ్యూస్ తెలిపారు. గౌరీష్ చరణ్ 532, మమత 517, కావ్య 517, కావ్య 501, ప్రశాంత్ 490, రాజకుమార్ 485, ధనుషా 381 మార్కు సాధించినట్లు పేర్కొన్నారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

పోర్టు హాస్పిటల్ టెండర్ రద్దుచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ టెండర్ రద్దు చేయాలని పోర్టు యూనియన్ నాయకులు జె.సత్యనారాయణ డిమాండ్‌చేశారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 205వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో ఆయన మాట్లాడుతూ ఏటా రూ.వందల కోట్లు లాభాలు సంపాదిస్తున్న పోర్టు ఉద్యోగుల ఆరోగ్యాన్ని వ్యాపారం చేయటం తగదన్నారు. ఈ సంవత్సరం సుమారు రూ.800 కోట్లు లాభాలు వచ్చాయని, దాంట్లో నాలుగో వాటా ఖర్చుపెట్టినా హాస్పిటల్లో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బందిని నియమించవచ్చని తెలిపారు. ఈ రకంగా ఆలోచించకుండా ప్రయివేటుకు దారాధాతత్వం చేయాలని ఆలోచించడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కెవిఎస్.కుమార్ సిహెచ్.తిరునాధరావునాయుడు, బి.జగన్, రాజగోపాల్, కె.సత్యనారాయణ, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి -గాజువాక : బ్రాహ్మణుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ కృషి చేస్తుందని ఆ సంస్థ సిఇఒ నాగ సాయి తెలిపారు. గాజువాక ఆటోనగర్ ఈ బ్లాక్‌లో సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన 'శుచి' ఫుడ్ ప్రొడక్ట్స్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ లక్ష్యాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీడ్ క్యాపిటల్ నిమిత్తం రూ.20 కోట్లను 15 ఏళ్లలో చెల్లించే విధంగా రుణం మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో రూ.5 కోట్ల గ్రాంట్ ఇచ్చినట్లు చెప్పారు. నిత్యం విశాఖ నగర ప్రజలకు అవసరమయ్యే ఆహార పదార్థాలను స్వచ్ఛంగా అందించడమే ఈ సంస్థ లక్ష్యమని వివరించారు. ఇడ్లీ, దోశ రుబ్బు, చపాతి తొలి దశలో తయారుచేస్తారని, బ్రాహ్మణ మహిళలకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి పి.దుర్గాప్రసాద్, ఐలా కమిషనర్ కిషోర్, ఐలా సభ్యులు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ గొర్తి, బాల త్రిపుర, బ్రాంచ్ మేనేజర్ తాత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. విశాఖపట్నం బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొదటి దఫాగా 127 మంది మహిళలు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. 25 కుట్టుమిషన్లతో శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కె.రమణ, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కె.దామోదరరావు పాల్గొన్నారు.

కుసులవాడలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం


ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని కుసులవాడ గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మిశివాజీ ప్రారంభించారు. కుసులవాడలో అయ్యప్ప ఇన్ ఫ్రా ప్రొడక్ట్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కొత్తపల్లి పాండురంగ రాజు సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను పంచాయతీకి అప్పగించగా పనులు పూర్తి చేసి బుధవారం ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావించి కంపెనీ సామాజిక బాధ్యత కింద రూ.7.67 లక్షల అందించామని కంపెనీ ప్రతినిధి వత్సవాయి రవివర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్, నాయకులు వత్సవాయి శ్రీనివాసరాజు, వత్సవాయి కృష్ణమూర్తి రాజు, వత్సవాయి రామకృష్ణంరాజు, గొట్టుముక్కల రామసత్యవర్మ, వత్సవాయి కృష్ణ, శంకాన లక్ష్మణరావు, పిల్ల జట్లయ్య పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల ప్రభంజనం

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పలు ప్రైవేటు పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.



వంక గ్రీష్మంత్ చరణ్, గొర్లి యజ్ఞశ్రీ, గల్లా గీతా చంద్రిక

ప్రతిభ విద్యాలయం విజయకేతనం

సబ్బవరం : పదో తరగతి ఫలితాల్లో స్థానిక ప్రతిభ విద్యాలయం విద్యార్థులు ప్రభంజనం సృష్టించి మండలంలోని టాపర్స్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ తెలిపారు. 134 మంది పరీక్షలకు హాజరుకాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల విద్యార్థి వంక గ్రీష్మంత్ చరణ్ (593) మండలానికి ప్రథమ స్థానం, గొర్లి యజ్ఞశ్రీ, గల్లా గీతా చంద్రికలు 591తో ద్వితీయ స్థానం, కె.సృజన 589తో మూడో స్థానంలోనూ నిలిచారు. 550 పైబడి మార్కులు 47 మంది, 500పైబడి 86 మంది సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ, ప్రిన్సిపాల్ అన్సీ జోసఫ్, డైరెక్టర్ శరత్ తేజ, హెచ్ఎం కనకమాలక్ష్మి అభినందించారు. మండలం టాపర్‌కు లక్ష రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు రూ.50వేలు చొప్పున నగదు పారితోషికాలు అందజేయనున్నట్లు కరస్పాండంట్ తెలిపారు.

సర్వజ్ఞ విద్యార్థుల సత్తా



భవిత శ్రీ

పరవాడ : పది పరీక్షా ఫలితాల్లో పరవాడ విద్యాసంస్థ సర్వజ్ఞ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ స్కూల్ విద్యార్థిని భవితశ్రీ (590) స్కూల్ టాపర్‌గా, 588 మార్కులతో భవాని, 587తో ఉదయ్ వర్ధన్, 584తో వెంకట్ సాయిదేవా తర్వాత స్థానాల్లో నిలిచారు. 23 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తమ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సర్వజ్ఞ యాజమాన్యం, విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



దీపికను సన్మానిస్తున్న భార్గవి కరస్పాండెంట్ రవి

భార్గవి విద్యార్థి దీపిక 594తో ప్రథమ స్థానం

కశింకోట : కశింకోట మండలం తాళ్ళపాలెం భార్గవి విద్యా మందిర్ విద్యార్థిని చేబ్రోలు దీపిక 594 మార్కులు సాధించింది. ఆమెను కరస్పాండెంట్ డి.రవి కుమార్ ఆధ్వర్యంలో పాఠశాలలో సన్మానం చేశారు.

సెయింట్ జాన్స్‌లో 100 శాతం ఉత్తీర్ణత

కసింకోట : కశింకోట సెయింట్ జాన్స్ హైస్కూల్లో పరీక్ష ఫలితాలకు 24 మంది మంది హాజరు కాగా, 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ బత్తుల అనురాధ తెలిపారు. వీరిలో జి .పూర్ణ సాయి (587) ప్రథమ స్థానం, డి.గ్రీష్మ సాయిశ్రీ (582) ద్వితీయ స్థానం, ప్రధాన్ ప్రవీణ్, వి.కీర్తిశ్రీ (575) తృతీయ స్థానం సాధించారు. 550 మార్కులు పైబడి 8 మంది, 500 మార్కులు పైబడి 14 మంది సాధించారు.



పూర్ణసాయి

సత్తాచాటిన గాయత్రి విద్యార్థులు



కొల్లి మోహన్

కశింకోట : మండలంలో తాళ్లపాలెం శ్రీగాయత్రి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో సత్తాచాటారు. కొల్లు మోహన్ (592)తో ప్రథమ స్థానం, ఓమ్మి కార్తీక్ (586) ద్వితీయ స్థానం, సుగ్గ శ్రీ వెంకట్ (585) తతీయ స్థానం సాధించారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ బి.రామ్ కుమార్, హెచ్ఎం వై.నగేష్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

గీతా విద్యార్థికి 561 మార్కులు



కె.కార్తిక్

కశింకోట : మండలంలోని కన్నూరుపాలెం గీతా హైస్కూల్ విద్యార్థి కె.కార్తిక్ 561 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్. అన్నారావు తెలిపారు. పదో తరగతిలో 24 మంది ఉత్తీర్ణత సాధించినట్ల ఆయన పేర్కొన్నారు.



చరణ్ సాయిని అభినందిస్తున్న కరస్పాండెంట్ జగదీశ్

వివేకానంద విద్యార్థుల ప్రతిభ

కశింకోట : టెన్త్‌లో కశింకోట శ్రీవివేకానంద ఇంగ్లీష్ మీడియం విదార్థి బొండా చరణ్ సాయి 592 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ మళ్ల జగదీష్ తెలిపారు, ఎం.మనస్వ (590), మళ్ల గుణప్రియా (586) సాధించారు. 19 మంది 500పైబడి మార్కులు సాధించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మళ్ల శైలజ పాల్గొన్నారు.



కె.యజ్ఞశ్రీను అభినందిస్తున్న యాజమాన్య ప్రతినిధులు

594 మార్కులు సాధించిన యజ్ఞశ్రీ

అచ్యుతాపురం : 10వ తరగతి పరీక్షల్లో అచ్యుతాపురం శ్రీభవాని విద్యానికేతన్ విద్యార్థి కే యజ్ఞశ్రీ 594 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం పొందింది. ఎల్.ధరణి 592, ఆర్.ప్రసన్న 590 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది.

అయ్యన్న విద్యార్థుల ప్రతిభ

కె.కోటపాడు : స్థానిక అయ్యన్న విద్య సంస్థల విద్యార్థులు పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. బగడి దివ్యక 586, రాయవరపు భవన శృతి 584 మార్కులు సాధించారు. ఉత్తం ఫలితాల పట్ట అయ్యన్న విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్కె కాశీం. అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

శీప్రకాష్ ప్రభంజనం



ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీప్రకాష్ విద్యార్థులు



భానుతేజస్‌ను అభినందిస్తున్న విద్యా సంస్థల అధినేత నరసింహారావు

నక్కపల్లి : పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.నందవరపు భానుతేజస్ 594, సామిరెడ్డి గీతిక 593, కడిమి అర్చన రేఖ 592, సకురు రుత్విక 592, మాదాన స్నేహిత్ 590 మార్కులు సాధించారన్నారు. 550 కి పైగా మార్కులు 91 మంది విద్యార్థులు సాదించారని, 500 పైగా మార్కులు 155 మంది సాదించారని ఆయన తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కే. నరసింహారావు, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు డి.వి. శ్రీనివాస్, సీతారాణి , ఉపాధ్యాయులు అభినందించారు.

శ్రీ విజ్ఞాన్ విజయభేరి

ప్రజాశక్తి–చోడవరం : టెన్త్ పలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారని స్థానిక శ్రీ విజ్ఞాన్ స్కూల్ డైరెక్టర్ ఎంఎంకె రాజు తెలిపారు. ఈ ఏడాది పరీక్షకు హాజరైన 157మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు వచ్చాయన్నారు. యడ్ల మోనీషా (597), పచ్చెర్ల డోలా హరిణి (595), బాలిబోయిన బాలాజీ (594), పవన్‌కుమార్‌నాయుడు (592), గ్రీష్మ (590), తేజాశ్రీ, మొల్లిసాయి శ్రీర్షికలకు (589) మార్కులు సాధించారని ప్రిన్సిపల్ జ్ఞానేశ్వరి తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను డైరెక్టర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.



యడ్ల మోనీషా, డోలా హరిణి, బాలాజీ

కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతోనే ఉగ్రవాదుల దాడి

ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేయాలి
సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి : జమ్మూకాశ్మీర్ పెహల్గామ ఉగ్రవాదుల దాడుల్లో సామాన్య పౌరులమృతికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఎం మండల కన్వీనర్ గంట శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆర్మీలో రిక్రూవెంట్ నిలిచిపోయిందని 1.80 లక్షల ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మీ రిక్రూట్మెంట్ చేయకుండా డబ్బులు మిగుల్చుకుని ప్రజలను చంపేస్తారా? అని ప్రశ్నించారు. జమ్మూ కాశ్మీర్ పహల్గామో ఉగ్రదాడిలో పౌరుల మరణానికి కేంద్ర ప్రభుత్వ తీరే కారణమని రిటైర్డ్ మేజర్ జనరల్ భక్షి ఆగ్రహం వ్యక్తం చేశారని, ఆయన మాటలు అక్షర సత్యాలు అన్నారు. రిపబ్లిక్ టీవీ చర్చలో ఆయన మాట్లాడుతూ సరిహద్దుల్లో టెర్రరిస్టులతో పోరాటం చేయాలంటే జవాన్ల అవసరం ఉంది అని పేర్కొన్నారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీన్ని గుర్తించాలన్నారు. తీవ్రవాదులు కాల్పుల్లో మతి చెందిన కుటుంబాలకి సీపీఎం ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్టు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



విశాల్‌ను అభినందిస్తున్న జెవివి నాయకులు

జెవివి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన విశాల్‌కు సత్కారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : జన విజ్ఞాన వేదిక 2025 రాష్ట్రస్థాయి 3వ సైన్స్ ప్రయోగాల వీడియో పోటీల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ భాగంలో ద్వితీయ బహుమతి పొందిన విశాల్‌ను జన విజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట అప్పారావు ఆధ్వర్యాన బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో బహుమతి పొందిన విద్యార్థిని, గైడ్ టీచర్ కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్‌రాయ్‌ను అభినందించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులు రెడ్డి పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు సౌకర్యాలు కల్పించండి

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలంలో ఈ నెల 30న నిర్వహిస్తున్న చందనోత్సవంలో వరాహ నరసింహస్వామి నిజరూప దర్శనం చేసుకునేందుకు లక్షలాదిగా భక్తులు హాజరవుతారని, సామాన్య భక్తులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని ఐక్యవేదిక కన్వీనర్ బొట్ట చిన్నియాదవ్ కోరారు. ప్రభుత్వ ప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే అవకాశాలు ఉన్నందున దేవస్థానం పాలకవర్గం అధికారులు, వీఐపీలకు రాచ మర్యాదలతో దర్శనాలు కల్పించడంలోనే నిమగ్నమై సామాన్య భక్తులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. అన్ని క్యూలైన్లలో చిన్నపిల్లల సౌకర్యార్థం మంచినీళ్లు, వేడిపాలు, బిస్కెట్స్ పంపిణీ చేయాలని, అలాగే గర్భిణులు బాలింతలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, దివ్యాంగులకు ట్రై సైకిళ్ల ద్వారా ప్రత్యేక దర్శనం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మార్పు చేయాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక రింగ్ రోడ్డు వద్ద జిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశానికి మార్పు చేయాలని బహుజన సమాజ్ పార్టీ అనకాపల్లి ఇన్‌చార్జి సూదికొండ మాణిక్యాలరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ అధికారి మన్మధరావును కలిసి వినతి పత్రం అందించారు. ప్రస్తుత కార్యాలయము ఐదవ అంతస్తులో ఉండటం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత రెండు నెలలుగా భవనంలో ఉపయోగించే లిఫ్ట్ పనిచేయక పోవడంతో ప్రజలు చాలా తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కొంటు న్నారన్నారు. కార్యాలయం పరిధిలో జిల్లాలోని 11 జాయింట్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉండగా ఆయా కార్యాలయాలకు సంబంధించి అనేక సమస్యలపై ప్రజలు జిల్లా కార్యాలయాన్ని సంప్రదిస్తారని అయితే లిఫ్ట్ పనిచేయకపోవడంతో వద్ధులు వికలాంగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా అధికారి మన్మధరావు స్పందిస్తూ సమస్య వాస్తవమేనని ఈ విషయాన్ని ఉన్నతాధికా రుల దష్టికి తీసుకువెళ్లామని వారు కూడా సానుకూలంగా స్పందించారని త్వరలోనే కార్యాలయాన్ని వేరేచోటకి మార్చే ప్రయత్నం చేస్తారన్నారు.

కిసాన్ డ్రోన్లపై అవగాహన

ప్రజాశక్తి- అనకాపల్లి : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా బుధవారం అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ డ్రోన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన కిసాన్ గ్రూప్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, డ్రోన్ పైలట్లకు, డ్రోగో డ్రోన్, విహంగ టెక్నాలజీ కంపెనీల ప్రతినిధులచే జరిగిన అవగాహన కార్యక్రమంలో డ్రోన్లు ఉపయోగించే విధానాన్ని తెలపడంతో పాటు వారి సందేహాలను నివత్తి చేశారు. డ్రోన్లు పొందే విధివిధానాలను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు తెలిపారు. లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ డ్రోన్లకు బ్యాంకు రుణం ఎలా పొందవచ్చు అనే విషయం తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎఆర్ఎస్ ఏడి ఆర్ డాక్టర్ ముకుందరావు, పంట కోత అనంతర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జగన్నాథరావు, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రభాకర్ రావు, సత్య దేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-సబ్బవరం : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో నిర్మించిన జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి బుధవారం అయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని మండల కేంద్రంలో అందుకే జనసేన పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. గత పది నెలలలో పెందుర్తి నియోజకవర్గం అర్బన్ అభివృద్ధికి రూ.76 కోట్లు, రూరల్ అభివృద్ధికి రూ.40 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు, రాష్ట్రంలో పెందుర్తి నియోజక వర్గం అభివృద్ధి పథంలో 5వ స్థానంలో నిలిచిందన్నారు. అంతకు ముందు కాశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పుల్లో మతి చెందిన వారికి సంతాపం తెలియజేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇకపై సబ్బవరం మండలంలో ప్రతి 15 రోజులకు ఒకసారి పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు, కూటమి నేతలు సాలాపు వెంకటేశ్వరరావు, ఇందల వెంకట రమణ, శరగడం ఝాన్సీ లక్ష్మీరాణి రాము, బెహరా భాస్కరరావు, మిడతాడ మహాలక్ష్మీ నాయుడు,బంతి కోళ్ల పద్మ, బైలపూడి దేముడు, కర్రి కనకరాజు, వనం సత్యనారాయణ, గవర అప్పారావు, దొడ్డి సూర్యప్రకాశరావు, గండి దుర్గాప్రసాద్, సింగంపల్లి శ్రీనివాసరావు , కర్రి నర్సింగరావు, ఉగ్గిన లక్ష్మీ రాము ,అక్కిరెడ్డి దుర్గి నాయుడు, గొర్లి చైతన్య, గొర్లి కుమారస్వామి, బలిరెడ్డి సత్య నారాయణ (రామకష్ణ), పల్లి మంగరాజు, ఆడారి నాగరాజు, మళ్ళ వెంకట రమణ, బంతి కోళ్ల పద్మ,టి శేఖర్, జెట్టి ప్రసాద్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల



అమర్‌నాథ్‌ను సత్కారిస్తున్న వైసిపి నేతలు

వైసిపి జిల్లా అధ్యక్షులు అమర్‌నాథ్‌కు సత్కారం

ప్రజాశక్తి- చోడవరం : అనకాపల్లి జిల్లా వైకాపా అధ్యక్షుడిగా నియమితులైన గుడివాడ అమర్‌నాథ్‌ను వైసిపి నాయకులు చోడవరంలో బుధవారం ఆయనను కలిసి సత్కరించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలం దరూ అండగా నిలుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ నర్సింగరావు, వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మాజీ సర్పంచ్‌లు సోమినాయుడు, బొడ్డు శ్రీరామమూర్తి, చవితిని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం

ప్రజాశక్తి-అనకాపల్లి : కోడూరు పారిశ్రామిక పార్కులో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొండుపాలెం, కోడూరు గ్రామాల్లో బుధవారం టిడిపి సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కొండుపాలెం గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ సాలాపు శివ అప్పల నాయుడు,ప్రధాన కార్యదర్శిగా గొంతిన రాము, కోడూరు గ్రామ టీడీపీ ప్రెసిడెంట్ రాకోటి చిన అప్పారావు, ప్రధాన కార్యదర్శితో ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలోని మౌలికసదుపాయాలు కల్పనకు కృషి చేస్తామన్నారు గ్రామంలోని 6 గురుకి 3లక్షల 80వేలు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము, డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కర్రీ బాబీ,శెట్టి వెంకటరమణ, దుల్ల జగన్నాధం, మధుపాడ నరసింగరావు, ఎంపీటీసీ పద్మావతి, తలారి కాశీ నాయుడు,ఎంపీటీసీ నారాపిన్ని చంద్రశేఖర్,పల్లెల నాగేశ్వర రావు, సూరిబాబు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి సెలవులు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నుండి జూన్ 12 తేదీ వరకు వేసవి సెలవులు ఉంటాయని కశింకోట ఎంఈఓ సురేష్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ ఆదేశాలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తిస్తాయని ఎంఈఓ తెలిపారు

వాడ్రాపల్లిలో గ్రామసభ

ప్రజాశక్తి -మునగపాక : మండలంలోని వాడ్రాపల్లిలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన అనంతరం నూకరాజు మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో ఆవ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. జలాశయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా చుట్టుపక్కల పలు గ్రామాల వారికి బోట్లు నడుపుకునేందుకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సరస్సుపై నిరంతర పర్యవేక్షణ జరగాలన్నారు. హానికరమైన అన్య దేశీవిజాతులను తొలగించి వివిధ రకాల చేప పిల్లలను విడవడం ద్వారా పునరుత్పత్తి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ నూకరాజు

హత్యకేసు ఛేదన



కేసు వివరాలు వెల్లడిస్తున్న రాంబిల్లి సిఐ

ప్రజాశక్తి-రాంబిల్లి : అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, చిన్నకలవలపల్లి గ్రామంలో చోటుచేసుకున్న దారుణ హత్యకేసు రాంబిల్లి పోలీసులు అత్యల్ప కాలంలో ఛేదించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, 4 ప్రత్యేక దర్యాప్తు బందాలు ఏర్పాటు చేశారు. ఈ బందాలు పరవాడ ఎస్‌డిపిఓ విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో, ఎస్‌హెచ్‌ఓ నరసింగరావు, ఎస్‌ఐలు సింహాచలం, ప్రసాద్, నాగేంద్ర వారి సిబ్బంది సమన్వయంతో ఆధారాలను సేకరించి కేసు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జల్లి అప్పలరెడ్డి తన తండ్రి జల్లి తాతారావును డబ్బు కోసం హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. అప్పులపాలవడంతో తండ్రిని 4 లక్షలు అడిగాడని అయినా అతను ఇవ్వకపోవడంతో పినతల్లి పిల్లలకు ఇస్తాడనే అనుమానంతో ఒకవేళ తన తండ్రి చనిపోతే ఆస్తి మొత్తం తనకే వస్తుంది కదా అన్న ఆలోచనతో , తనకు పరిచయమున్న సారిపల్లి స్వరూప్, నక్కా రాజశేఖర్‌లతో రూ.2 లక్షల కిరాయికి ఒప్పందం కుదుర్చుకొని, ఐరన్ రాడ్డతో పథకం ప్రకారం హత్య చేయించినట్టు ఒప్పుకున్నాడు. నిందితులు తన ఇంటి మేడపై నిద్రిస్తున్న తాతారావును ఇనుపరాడ్డతో కొట్టి దారుణంగా హత్య చేసినట్లు విచారణలో తేలింది. హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్డు సీజ్ చేశారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. రాంబిల్లి పోలీసులను ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా ప్రశంసించారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటారని, ఈ సంఘటన మరోసారి నిరూపించింది. రాంబిల్లి సిఐ తెలిపారు.

పైలా ప్రసాదరావుపై తప్పుడు ప్రచారం తగదు




కొండలరావు

ప్రజాశక్తి- దేవరాపల్లి : టిడిపి నేత పైలా ప్రసాదరావుపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పైలా యువసేన మండల అధ్యక్షులు గట్రెట్టి కొండలరావు అన్నారు. పైల ప్రసాదరావు పార్టీని, తమ కార్యకర్తలను ఎన్నడూ మోసం చేయలేదని కార్యకర్తలకు ఎప్పుడు, అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో కార్యకర్తల కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఉన్నారు. పైలా నమ్ముకున్న కార్యకర్తలు ఇబ్బంది పడటానికి పైలా ప్రసాదరావు పార్టీ టిక్కెట్ కేటాయించి 20 రోజులు ప్రచారం చేసిన తరువాత టిక్కెట్ మార్చినా సరే పార్టీ నిర్ణయానికే కట్టుబడి వున్నారు తప్ప ఎటువంటి తప్పు చేయలేదు. పార్టీ కోసం పైలా కోట్ల రూపాయలు ఖర్చు చేశారు తప్ప పార్టీ నుంచి ఎప్పుడూ రూపాయి ఆశించలేదు. పైలా అనుచరులను కాపాడుకోవడానికి ఆయనకు అధికారంలో సంబంధం లేదు గత 15 సంవత్సరాల నుండి ఆయనను నమ్ముకున్న ఏ ఒక్క కార్యకర్త ఇబ్బంది పడలేదు పార్టీ అధికారంలో లేనప్పుడు 2019 నుంచి 2024 వరకు ఎన్నో కేసులు పెట్టుకొని 2024లో మాడుగుల కోటలో పార్టీ జెండా నిలబెట్టారు అధికారం లేనప్పుడే నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలు తీరుస్తూ పార్టీని నిలబెట్టారు పార్టీ నిర్ణయం మేరకు మాడుగుల ఎమ్మెల్యే బండారు వున్నారు ఆయనకే తన అనుచరులను అప్పగించి తాను పనితాను చేసుకుంటున్నారు అది చూసి ఓర్వలేక పార్టీలో అంతర్గత కుమ్ములాటలు తేవాలని మీరు ఎన్ని తప్పుడు రాతలు రాసినా కార్యకర్తలు నమ్మరు నిజంగా పైలా మమ్మల్ని పట్టించుకో పోతే మేమే రోడ్డెక్కుతాం కాని పైలా ఇప్పటికి మమ్మల్ని స్వంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారన్నారు.

బాధితులకు సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి- సబ్బవరం : పెందుర్తి మండలం చింతల అగ్రహారం గ్రామానికి చెందిన కాళ్ల లిఖిత అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో ఆమెకు శస్త్రచికిత్స చేసేందుకు మూడు లక్షలు అవసరమని వైద్యులు నిర్ధారించి పత్రం ఇవ్వగా స్థానిక ఎమ్మెల్యే స్పందించి సిఎం సహాయనిధి ద్వారా లిఖిత తల్లిదండ్రులకు ముందస్తుగా లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసి) ద్వారా చెక్కును లిఖిత తల్లిదండ్రులకు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సభలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్యంతో బాధపడితే ముందుగా ఆస్పత్రికి వెళ్లి వాళ్లకి వైద్య పరీక్షల ఖర్చులు, సర్జరీ నిమిత్తం ఎస్టిమేషన్ చేయించి లెటర్ ఇస్తే ఎల్‌ఓసి ద్వారా ముందస్తుగా చెక్కును అందజేయడం జరుగుతుందని, అలాగే వైద్యం చేయించుకున్న వారికి కూడా ఆయా ఖర్చులను సిఎం సహాయ నిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు సాలాపు వెంకటేశ్వరరావు, ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, బైలపూడి దేముడు, శరగడం రాము, బంతికోళ్ల పద్మ,కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

ఉద్యోగ విరమణ ఆత్మీయ సత్కారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

గొర్లి ధర్మవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తూ బుధవారం ఉద్యోగవిరమణ చేసిన డేవిడ్ జాషువా దంపతులను ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘ ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, జి అశ్వినీనాకరాజు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు జాషువా సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు, గ్రామస్తులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రంథాలయానికి ఫర్నీచర్ వితరణ

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని తురకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల గ్రంథాలయానికి ప్రముఖ కవుల ముఖచిత్రాలు, బెంచీలు, వుడ్ అలమారాలు తదితర ఫర్నీచర్‌ను శ్వేతా స్నిగ్ధరణ్ నిహారిక శ్రీ హరి గోపాల్ బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాశీ దాతలకు అభినందనలు తెలిపారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయా లని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకోవాలని, సమాజాన్ని మార్చేశక్తి ఒక గ్రంథాలయానికి మాత్రమే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సిహెచ్‌వై రాజేంద్రప్రసాద్, నోబుల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ , గ్రామనాయకులు వెంకునాయుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట

మండలంలోని దిబ్బిడిలో విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో మంజూరు చేసిన తాగునీటి బోర్లను బుధవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో బోర్లు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గోకవాడ కోటేశ్వరరావు, దొంకిన అప్పలనాయుడు, పాలసంఘం అధ్యక్షులు ముమ్మిన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బోరు రిగ్గింగ్ పనులు ప్రారంభిస్తున్న గేదెల సత్యనారాయణ

టెన్త్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా



అనకాపల్లిలో విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు

టెన్త్ ఫలితాల్లో అనకాపల్లి జిల్లాలో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఈ విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని పది పరీక్షలు 956 మంది రాయగా 693 మంది ఉత్తీర్ణత సాధించారని, 72 శాతం ఉత్తీర్ణత వచ్చిందని ఎంఈఓ నరేష్ తెలిపారు. మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె విద్యాసాగర్ 588 మార్కులు, నక్కపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి నాగ స్వాతి, వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గన్నెమ్మ 577 మార్కులు సాధించారన్నారు.

నక్కపల్లిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి బొడ్డు నాగ స్వాతి 577 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

నాతవరం :మండలంలో గునుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గానుగుల ప్రశాంతి 583, నాతవరం జడ్పీ హైస్కూలు యాదగిరి ప్రేమ్ కుమార్ 580, కేజీబీవీ విద్యార్థిని ఎస్ వర్షిని 572 మార్కులు సాధించారు.ఎంఈఓ - 2 వరహాలు బాబు విద్యార్థులను అభినందించారు.మండలంలో 86శాతం, రామన్నపాలెం ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు.

కొత్తకోట:రావికమతం మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల లకు చెందిన బాలికలే టాపర్లుగా నిలిచారు. రావికమతం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఎం.సుజన 579,ఏపీ మోడల్ స్కూల్ ధనలక్ష్మి 577, చిన్నపాశీల పాఠశాలకు చెందిన గాయత్రి 575 మార్కులు సాధించారు.

కొత్తకోట జిల్లా పరిషత్ పాఠశాల 82 శాతంతో బివి కిషోర్ 566, గీతా భవాని 564, జనని 557, దొండపూడి 85 శాతంతో ఎస్ భవ్య శ్రీ 547, సిహెచ్ తేజస్విని 530, పి దినేష్ నాయుడు 516, టిఅర్జాపురం 80 శాతంతో సాయి లోకేష్ 566, ఎస్ యశ్వంత్ 536, ఆర్ జయలత 510, రావికమతం -1జిల్లా పరిషత్ పాఠశాలలో 83 శాతంతో ఎస్ నందిని 547, వి పవిత్ర 536, జే దివ్య 536, రావికమతం -లో జిల్లా పరిషత్ పాఠశాల 86 శాతంతో సుజన 579, పవిత్రశ్రీ 574,కె దీప్తి 564, చిన్నపాచిల 84 శాతంతో పి గాయత్రి 575, ఎస్.తులసి 561, టిలక్ష్మి నాయుడు 555, మేడివాడ 82 శాతం ఉత్తీర్ణతతో సాహిత్య 565, భార్గవి 564, తేజస్విని 558, తోటకూర పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 91 శాతంతో దుర్గాప్రసాద్ 527, జెడ్ కొత్తపట్నం పాఠశాలలో 86 శాతంతో ఆర్ తేజ 479, మరుపాక ఏపీ మోడల్ స్కూల్ 97 శాతం తో ధనలక్ష్మి 577, ఎస్ తనుజ 571, యు కీర్తన,567 మార్కులు సాధించారు. గర్నికం కేజీబీవీ పాఠశాలలో 93 శాతంతో వర్షిత్ లాస్య 568, హిందూ శ్రీ 567,ఎస్ సంగీత 540, సాధించారు...

రావికమతం మండలం ప్రయివేట్ పాఠశాల లో కొత్తకోట కు చెందిన అర్క్ బ్రర్డ్ పాఠశాల 99.9 శాతం తో ఎస్ ఉదయ్ ప్రసాద్ 582, ఎస్ తులసి 565,జి లోహిత 564 మార్కులు సాధించగా కొత్తకోట సెంట్ మేరీ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణతతో పి. రామకృష్ణ 580, హర్షిత 577, హేమంత్ కేజీయా 561, రావికమతంలో సిద్దార్థ హైస్కూల్ 90 శాతంతో హేమ చంద్ 582, జామి అనురాధ 572, జ్యోతిర్మయి 570 మార్కులు సాధించారు.

చీడికాడ:మండలంలో 470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 450 మంది ఉత్తీర్ణతలయ్యారు. మౌనిక



కొరువాడలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

582 మారులు, అప్పలరాజు పురం జిల్లా పరిషత్ పాఠశాల కే జోత్స్న 579 మార్కులు సాధించారు.కోణం గురుకుల పాఠశాల శత శాతం ఉత్తీర్ణత సాధించింది. ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్‌లో యశస్విని 572 మార్కులు సాధించింది.

కోటవురట్ల: మాకవరపాలెం మండలంలో 422 పరీక్షలకు హాజరుకా 317 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు, కేజీబీవీ పాఠశాలలో శాత శాతం, బూరుగుపాలెం జిల్లా పరిషత్ 45, జిల్లా పరిషత్ వజ్రగడ 14, జిల్లా పరిషత్ గిడుతూరు 68, జిల్లా పరిషత్ మాకవరపాలెం 90, జిల్లా పరిషత్తు కోడూరు 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మండలంలో 98శాతం ఉత్తీర్ణత సాధించారు, 443 మంది 434 మంది ఉత్తీర్ణులయ్యారు. జాహ్నవి 589 జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, లాలం ఇందు 586 జిల్లా పరిషత్ జల్లూరు పాఠశాల, టి జయశ్రీ 580 జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు సత్తాచారు. ప్రైవేటు పాఠశాలలో చాణిక్యలో 17 విద్యార్థులకు 17, శ్రీ విద్యాన్ 3 విద్యార్థులకు 3 ఉత్తీర్ణులు అయ్యారు.

నర్సీపట్నం రూరల్:మండలంలోని వేములపూడి మోడల్ స్కూల్‌లో 92 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 91 మంది పాస్ అయ్యారు. వీరిలో లక్ష్మి తేజ శ్రీ 587, ధీరజ్, అయ్యప్ప అభిరామ్ 582 మార్కులు సాధించారు.వీరిని ప్రిన్సిపాల్ సంధ్య అభినదించారు.

రోలుగుంట: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు డిఎస్ఎస్వి.ప్రసాద్ తెలిపారు. 67 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 55 మంది పాసైనట్లు చెప్పారు. 570 మార్కులు సాధించి ఎ.వర్షిని స్కూల్ టాపర్‌గా నిలిచారన్నారు. కీర్తన 566, సోమేశ్వరి 555, వరప్రసాద్ 548, నిహారిక 544, శ్రీలత 539, హేమ 535, దినేష్ 528, రాము 517 మార్కులు సాధించారని చెప్పారు. రోలుగుంట కేజీబీవీ విద్యార్థి ఎల్.హర్షి 578 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందని ఎస్‌వో తులసి తెలిపారు.

మాడుగుల:పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మాడుగుల మండలంలో విద్యార్థినులదే పై చేయిగా నిలిచింది. 709 మంది పరీక్షకు హాజరవ్వగా బాలురు 290, బాలికలు 323 మంది ఉత్తీర్ణులయ్యారు. మాడుగుల సెయింట్ టెన్స్ పాఠశాల విద్యార్థిని సీలపు పూజిత్ 585, వీరనారాయణ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి ఎల్లపు జస్వంత్ 58, గాదిరాయ్ జిల్లా పరిషత్ హై స్కూల్ కోరుకొండ మౌనిక 583 మార్కులు సాధించారు.

అనకాపల్లి:పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తుమ్మపాల జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 93శాతం ఉత్తీర్ణత సాధించారు. పెంటకోట కావ్యశ్రీ 586 మార్కులతో స్కూల్ టాపర్‌గా, ఝాన్సీ 583, ఎన్‌పిఎం మాధురి 569 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం శంకర్రావు, స్కూల్ కమిటీ చైర్మన్ బలరాం, మాజీ సర్పంచ్ కర్రి బాబి, ఎక్స్ అఫీషియో మెంబర్ ఆడారి గోవిందరావు అభినందించారు. మామిడిపాలెం జెడ్‌పి హైస్కూల్ నుండి 137 మంది పరీక్షలకు హాజరు కాగా 130 మంది పాసై 94.8శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల విద్యార్థులు పీలా భవితశ్రీ 588 మార్కులతో ప్రథమ స్థానం, దండుపాటి యశోదర 574తో ద్వితీయ స్థానం, వియ్యపు హరీష 570 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నుండి ఎస్.సంజయ్ 573 మార్కులతో ప్రథమ స్థానం, బర్ల యశ్వంత్ 562తో ద్వితీయ, కె.రోహిత్ మూడో స్థానంలో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కర్రి గంగాధర్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గొర్లె నాయుడు, అధ్యాపకులు అభినందించారు.

ఉత్తమ ఫలితాలు

కశింకోట : కశింకోట బాలికలు హైస్కూల్ విద్యార్థి ఎం.గౌరి 579 మార్కులు సాధించినట్లు హెచ్ఎం ఎంఎస్.స్వర్ణ కుమారి తెలిపారు. మండలంలోని తేగాడ కెజిబివి విద్యార్థి జి.లావణ్య 566 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ దొండా చంద్రకళ తెలిపారు. మండలంలోని తాళ్లపాలెం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె.లక్ష్మి గాయత్రి 585 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జి.గ్రేస్ తెలిపారు. పాఠశాల నుండి 71 మంది ఉత్తీర్ణులు కాగా, 9 మంది ఫెయిలయ్యారు. 88.75శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు.

93.85 శాతం ఉత్తీర్ణత

యలమంచిలి : పదో తరగతి పరీక్షల్లో మండలంలో విద్యార్థులు 93.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలం 1,069 మంది పరీక్షలు రాయగా 996 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వై.మీనాక్షి తెలిపారు. వీరిలో ప్రభుత్వ పాఠశాలల నుండి 609 మందికి 538 మంది పాసై 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్స్‌గా యలమంచిలి జెడ్పీ బాలికల హైస్కూల్ విద్యార్థిని టి.సౌగంధిక (589) ప్రథమ, పులపర్తి జడ్పీ హైస్కూల విద్యార్థి బి.లక్ష్మీగంగోత్రి (584) ద్వితీయ, ఏటికొప్పాక జడ్పీహెచ్ఎస్ నుండి కావ్య (577), కొత్తపేట జడ్పీహెచ్ఎస్ ఎస్.స్వాతి (577) తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి శ్రీ చైతన్య విద్యార్థి వై.అనిషా 599 మార్కులతో ప్రథమ, సాధన హైస్కూలు విద్యార్థి యెడ్ల పూజిత 598తో ద్వితీయ, భాష్యం విద్యార్థి పి.అభిశ్రీఖరి 594 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ మీనాక్షి వివరించారు.

విద్యార్థులకు ప్రశంస

మునగపాక : టెన్త్ పరీక్ష ఫలితాలలో స్థానిక జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఆడారి లక్ష్మీ గణేష్ (586), బుదిరెడ్డి రేణుక (579), టెక్కలి భాగ్యలక్ష్మి (578) మార్కులతో ప్రథమ స్థానాల్లో నిలిచారు. 500కు పైబడి మార్కులు 17 మంది, 450 పైబడి 26 మంది విద్యార్థులు సాధించారు. వారిని హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, ఎంఈఓ బుద్ధ శివ నాయుడు, వేణుగోపాల్, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్ర రామారావు అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

రాంబిల్లి : మండలంలోని పంచదారలకు చెందిన అల్లు జస్వంత్ 587, దూళి హేమలత 560 మార్కులు సాధించారు. వారిని టిడిపి మండల అధ్యక్షులు దిన్ బాబు, స్కూల్ చైర్మన్ సూరిఅప్పారావు, హెచ్ఎం రమణమూర్తి, సూరిబాబు అభినందించారు.

బాలికలదే హవా..

పరవాడ : పరిధిలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఈ ఏడాది కూడా బాలికలదే హవా కొనసాగింది. మండలంలో 87.57 శాతంగా మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 13 పాఠశాల నుండి 756 మంది పరీక్షకు హాజరు కాగా, 662 మంది విదార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 308 మంది, బాలికలు 354 మంది ఉన్నారు. పినమడక హైస్కూల్ 18 మందికి 18 మంది పాసై 100 శాతం ఉత్తీర్ణతో మండలంలో మొదటి స్థానం, తానాం బిసి వెల్ఫేర్ పాఠశాల 98.72 శాతంతో ద్వితీయ స్థానం, పెదముషిడివాడ హైస్కూల్ 97.65 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. పెదముషిడివాడ హైస్కూల్ విద్యార్థి ఎ.వెంకటజయ (595) మండలంలో టాపర్‌గా, లంకెలపాలెం హైస్కూల్ విద్యార్థి కె.ప్రవీణ్‌కుమార్ (586) ద్వితీయ, లేమర్తి అగ్రహారం హైస్కూల్ విద్యార్థి జి.భార్గవి తృతీయ స్థానిక సాధించారు. రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట హైస్కూల్ 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. గ్రామానికి చెందిన యోగేంద్ర సాయి 572తో మొదటి స్థానం, గొల్లగుంటకు చెందిన షైనా సుల్తానా 563తో ద్వితీయస్తానం, బషీరున్ 535 మూడో స్థానం, మోహిత్ కుమార్ 530 నాలుగో స్థానం సాధించారు.

98 శాతం ఉత్తీర్ణత

చోడవరం : పదవ తరగతి పరీక్షల్లో మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 1103 మంది పరీక్ష రాయగా, 1012 ఉత్తీర్ణులై 98 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఇఒ సింహాచలం తెలిపారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 88 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 12 పాఠశాలల నుండి 700 మంది పరీక్షలు రాయగా, 614 మంది ఉత్తీర్ధులయ్యారు. మహాత్మ జ్యోతిరావు పూలే, కస్తూరిబా పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. చోడవరం బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.రమాగాయత్రి (590), సిహెచ్ కీర్తి (588), లక్ష్మీపురం హై స్కూల్ విద్యార్థి జె.హేమలత(587) మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మండల టాపర్స్‌గా నిలిచారు.

జెడ్‌పి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థి మజ్జి రవి 581 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. మండలంలోని కోరువాడ హైస్కూల్‌కు చెందిన వేచలపు పవిత్ర (576)తో స్కూల్ ప్రథమ స్థానం, వి.నందిని (560) ద్వితీయ, సిహెచ్.వినీషా 559 తృతీయ స్థానంలో నిలిచారు. కొరువాడ హైస్కూల్ చరిత్రలో వి.పవిత్ర 576 మార్కులతో రికార్డు సృష్టించడంతో పాటు మండలస్థాయిలో తతీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం.కమలాకుమారి తెలిపారు.

85.81 శాతం ఉత్తీర్ణత

సబ్బవరం : మండలంలోని పదో తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో 85.81 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు ఎంఈఒలు ఎస్. లక్ష్మణరావు, ఎం జె రవీంద్రబాబు తెలిపారు. మండలం నుండి 543 మంది పరీక్షలకు హాజరుకాగా 466 మంది ఉత్తీర్ణత సాధించారు. తవ్వవానిపాలెం జెడ్‌పి హైస్కూల్‌లో 21 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించగా, బోకం హర్షిత్ (585)తో మండలంలో ప్రథమ స్థానం, ఆరిపాక హైస్కూల్ నుండి 72 మందికి 52 మంది ఉత్తీర్ణత సాధించగా ఎస్.గౌతమి (584) ద్వితీయ స్థానం, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి 116 మందికి 101మంది ఉత్తీర్ణత సాధించగా, కె.చరిష్మా (583) తృతీయ స్థానంలో నిలిచారు.

దేవరాపల్లి : మండలంలోని తిమిరాం గ్రామానికి చెందిన గుంపాన ఉదయ్ కుమార్ 590తో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వేచలం హైసూల్ హెచ్ఎం దేవుపల్లి నరసింహమూర్తి తెలిపారు. దేవరాపల్లి ప్రభుత్వం పాఠశాలకు విద్యార్థులు ఎన్.చరణ్ (571), కె.వాసవి (567) మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వీరిని ఎంఈఓలు బి.పడాల్ దాసు, వి.ఉషారాణి, కమిటీ చైర్మన్ వారధి దేవుళ్ళు అభినందించారు. కెజిబివి విద్యార్థులు 39 మందికి 33 మంది పాసై 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ సిహెచ్ భువనమాధురి తెలిపారు. పెద్దాడ శ్రావణి (543), కొయినాన త్రిపుర కళ్యాణి (541) మార్కులు సాధించారు.

బుచ్చయ్యపేట : మండలంలోని వడ్డాది జడ్పీ హైస్కూల్లో 158 మంది పరీక్షలకు హాజరు కాగా126 మంది ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం పీవీ శేషుబాబు తెలిపారు. ఎస్.సాయి కుసుమ (578), గేదెల మమత (566), ఎస్.నోము శ్రీసత్యకు (561) మార్కులు సాధించారు. సీతయ్యపేట హైస్కూల్ విద్యార్థి కొండపల్లి శ్రీలక్ష్మి, గోకివాడ విజయ 578 మార్కులు, దిబ్బిడి హైస్కూల్ విద్యార్థి తుంపాల శ్రావణి 575, పిట్ల అరుణ్ 560, గొన్నబత్తుల భారతి 559 మార్కులు సాధించారు. వీరిని హెచ్ఎంలు శేషుబాబు, సత్యారావు, ఎస్ఎంసి చైర్మన్ కోవెల వెంకటరమణ, పల్లి అప్పన్న , తదితరులు అభినందించారు.



జాహ్నవి 589, కోటవురట్ల




ఇందు 586, జల్లూరు



జయశ్రీ 580, కోటవురట్ల



ప్రసాద్, 582,కొత్తకోట



విద్యా సాగర్, 588, వేంపాడు



స్వాతి, 577, నక్కపల్లి



గన్నెమ్మ 577, వేంపాడు



నాతవరంలో అభినందిస్తున్న టీచర్లు



ఎంపిడిఒకు వినతి పత్రం ఇస్తున్న వ్యాపారులు

వ్యాపారులకు వసతి సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి వారపు సంతలో చిరు వ్యాపారులకు వసతి సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎంపీడీవో సీతారామరాజుకు బుధవారం వారపు సంత ఆశీలు హక్కుదారులు దేవవరపు కొండలరావు వినతిపత్రం అందజేసారు. ఈనెల 2వ తేదీన ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారులకు సంబంధించిన పాకలన్నీ కాలిపోవడం జరిగిందన్నారు. పాకలు కాలిపోవడంతో సరైన వసతి సౌకర్యం లేనందున వ్యాపారులు ప్రతి శుక్రవారం జరిగే వారపు సంతపు రాలేదని, దీని కారణంగా, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆశీలు వసూలు అయ్యే అవకాశం లేదని ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. చిరు వ్యాపారులకు వసతి సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ నిర్వాహకులు కొప్పిశెట్టి కొండబాబు, తోలేటి శ్రీనివాస్ ఉన్నారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

ఉపాధి హామీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -రావికమతం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని రావికమతం సర్పంచ్ గెంజి మొదినాయుడు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరావు తెలిపారు. మండల కేంద్రంలో పెద్దిరాజు చెరువులో బుధవారం ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన 100 రోజులు పని దినాలను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు గెంజి ఈశ్వరరావు, జనసేన నాయకులు రామసూరి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటరమణ, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీను, గొంప ఎంపీటీసీ సూర్యనారాయణ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పులగాయల సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ రాజకుమారి పాల్గొన్నారు.



హెచ్ఎం కు కరపత్రాన్ని ఇస్తున్న గ్రంథాలయ అధికారి

వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 28 వ తేదీ నుండి జూన్ 6 వరకు విజ్ఞాన వేసవి శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి జనార్ధన్ కోరారు. బుధవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక పాఠశాల హెచ్.ఎమ్.కవిత కు అందజేశారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, ముగింపు రోజున విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.

ఉగ్రదాడులు హేయం : కూటమి నేతలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జమ్మూ కాశ్మీర్ పర్యాట కులపై జరిగిన ఉగ్రదాడిని నిరశిస్తూ బుధవారం నర్సీపట్నంలో ఆ పార్టీ నాయకులు పార్టీ జెండాను అవనతం చేశారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ఈ దాడిలో 28 మంది పర్యాటకులు చనిపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్, ప్రోగ్రాం కమిటీ మెంబర్లు కొత్తకోట రామశేఖర్, పినపోతుల నాగు పాల్గొన్నారు.

నక్కపల్లి:

జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడం చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి, సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సంతాపాన్ని ప్రకటిస్తున్న నాయకులు

సమస్యలపై మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించకపోతే ఎలా బతుకుతారని ప్రశ్నించారు. జనాభాకు తగ్గట్లు వర్కర్లను నియమించాలని కోరారు. కార్మికులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అమర్‌నాథ్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను బుధవారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌ను శాలువతో సత్కరించారు. అనంతరం కొద్ది సేపు సమావేశమై నియోజకవర్గంలోని పార్టీ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే



తనిఖీలు చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ డైనమిక్ వెహికల్ చెకింగ్, నార్కోటిక్ డాగ్ తనిఖీలు నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. గంజాయి అక్రమ రవాణా నిరోధానికి ఈ తనిఖీలు చేపట్టామని సీఐ తెలిపారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -రావికమతం :మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో డ్రెనేజీ పనులకు సర్పంచ్ గెంజి మోది నాయుడు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎస్సీ కాలనీ అంబేద్కర్ విగ్రహం నుంచి గ్రామ సచివాలయం వరకు గ్రామ పంచాయతీ నిధులతో సిసి డ్రైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గెంజి ఈశ్వరరావు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీను, గొంప ఎంపీటీసీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

డస్ట్ బిన్ల పంపిణీ

ప్రజాశక్తి -రావికమతం:మండలంలోని కవగుంట గ్రామ పంచాయతీ కవగుంట, బుడ్డిబంద గ్రామాల్లోని రెండు అంగన్వాడీ కేంద్రాలకు నాలుగు డస్ట్ బిన్లు చొప్పున సర్పంచ్ దాసరి సూర్యకుమారి, కార్యదర్శి రాజబాబు బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చెత్తా చెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉండేందుకుగాను డస్ట్ బిన్లు లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు నాగమణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.25 వేల విరాళం

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలోని ఎం. కోడూరు గ్రామంలో మరిడి మాంబ అమ్మవారికి అదే గ్రామానికి చెందిన కీర్తిశేషులు పడాల కృష్ణమూర్తి, భీమ రాజమ్మ జ్ఞాపకార్థం కుమారుడు మాజీ కోపరేటివ్ అధ్యక్షులు పడాల అప్పలనాయుడు, కృష్ణవేణి దంపతులు అమ్మవారి ఆలయానికి సిసి కెమెరాలు నిమిత్తం సుమారు 25 వేలు రూపాయల నగదును బుధవారం సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ గెంజి రాజేష్ కుమార్ కు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ముమ్మిన రమణబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, శీను, త్రినాద్, తదితరులు పాల్గొన్నారు.

పోర్టు కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్: విశాఖ పోర్ట్ జెపి ఆఫ్ సోర్స్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, 8 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో పోర్టు చైర్మన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ పోర్టు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ గత 7 నెలల మెరైన్ డిపార్ట్మెంట్ జెపి ఆఫ్ సోర్స్ (కాంట్రాక్టర్ వద్ద) కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వారికి కనీస వేతనాలు జివో ప్రకారం రూ.23 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13,695 మాత్రమే ఇస్తున్నారని, మిగిలిన సుమారు రూ.10 వేలు అక్రమంగా కాంట్రాక్టర్ కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నార న్నారు. అలాగే 12 గంటలు పని చేయించుకుని ఓటి కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. వీక్లీ ఆఫ్, పండగలకు, ప్రభుత్వ సెలవుదినాలు కూడా ఇవ్వడం లేదని ఈ రకంగా చట్టాల్ని అమలు చేయని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే మార్చిలో సంబంధిత కాంట్రాక్టర్‌ని, డీసీని కలిశామని చైర్మన్‌కు కూడా వినతిపత్రం అందించామని అయినా పరిష్కారం కానందున నిరసన చేపట్టామని 14 రోజుల్లోపు సమస్య పరిష్కారం కాకపోతే మే 20 నుండి నిరవధిక సమ్మె చేస్తామని, దీనికి సంబంధించి చైర్మన్‌కి సమ్మె నోటీసు అందించామన్నారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ పోర్ట్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జెపి ఆఫర్స్ కార్మికులు శ్రీను, అప్పలరాజు,కనకరాజు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు ఇస్తున్న జెవివి ప్రతినిధులు

సైన్స్ వీడియో పోటీల్లో విజేతలకు జెవివి బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్:జన విజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సైన్స్ వీడియో పోటీల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందిన నర్సీపట్నం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు జె.వి.వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులురెడ్డి, జిల్లా నాయకులు కె.జోగి నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు మాధవి బుధవారం స్కూల్లోనే బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకమైన బహుమతి గెలుచుకున్నందుకు ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

మాడుగులలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి- మాడుగుల:మాడుగుల వైభవ సీతారామ ఆలయంలో బుధవారం జరిగిన ఉచిత దంత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. భానోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు రాపేటి రామకొండరావు ఆధ్వర్యంలో ఈ శిబిరంలో నిపుణులైన దంత వైద్యులు 86 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, బొడ్డేడ గంగాధర్, శివాజీ రాజు పాల్గొన్నారు.



కిట్లను పంపిణీ చేస్తున్న సూర్యచంద్ర

సభ్యత్వ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నాల్గో విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నర్సీపట్నం కృష్ణాప్యాలెస్‌లో జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు వారి కుటుంబాలకు భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, నాయకులు పాల్గొన్నారు.